నువ్వెంగని వనేకం నే నెరుగుదును రోజులు మార్తాయి. దాని కేం గాని అమ్మ వైనందుకు ఈ మాత్రం కోరిక తీర్చలేవామ్మా ?"

"చిన్నప్పు డెప్పుడో చేస్తే మరి మీ ఇష్టప్రకారమే జరుగును ఇంతదాన్నై ఇంత చదువుకొని, బొత్తిగా బొమ్మలా ఎలా కూర్చోగలను? నాకూ డా యేవో కొన్ని ఆశలు వుంటాయిగదూ?"

"ఒంటే మీ నాన్నగార్నే అడుగు ఆయనవగ్గర నోరు లేవదు మళ్ళీ. నా దగ్గరే ఈ వేషా లన్నీ నీ పెంకె కోర్కెలు నేను తీర్చలేను" కోపంగా లేచిపోయింది కమల

"నాన్నగార్నే అడగగలిగితే నీవఱకూ రావడం దేనికో?" కన్నీళ్ళ పర్యంత మైంది కళ్యాణి

"పెడుచదువులూ, కెడబుద్ధులూను" సణుక్కుంటూ నిష్క్రమించింది కమల అచేతనంగా అటే చూస్తూ కూర్చున్న కళ్యాణి, అట్లా ఎంత సేపు కూర్చుందో.

"ఏం చెల్లాయ్! వసంతోదయం గూర్చి ఏమైనా కవిత్వం వ్రాయబోతున్నావా?" అన్న చిన్నన్నయ్య మురళి కంఠం విని వులిక్కిపడి చూచింది

బాలభానుని బంగారు కిరణాలలో మునిగి తేలుతోంది జగం తన పరధ్యానానికి తానే సిగ్గుపడ్తూ లేస్తూన్న కళ్యాణి తన వెనుక కిలకిలలు విని వెనక్కు తిరిగి చూచింది మందారచెట్టుక్రింద ముఖం కడుక్కుంటూన్న వదిన "అంత పరధ్యానం మొచ్చిందే కళ్యాణీ! ఈ సుందర వాతావరణంలో ఏ సుందరాకారుడైనా తలపుకు వచ్చాడా!" అంటూ హాస్యం చేసింది

చిరుకోపం వచ్చింది కళ్యాణికి నీమాట పూర్తిగా కాదనగల సాహసం లేదు వదినా నాకు అనుభవంవల్ల కలదిచ్చే అభిప్రాయాలు కదా!"

తన విసురును తనకే త్రిప్పికొట్టిన ఆడపడచు అతితెలివికి ఆశ్చర్యపోయింది వదిన

కళ్యాణి మేడమెట్లెక్కుతుండగా ఎదురైన పెద్దవదిన "ఏమండోయ్. తమ రింత ఉదయమే లేచారు? ఏదో విపరీతమే దివ్వాళ!" అని పలకరించింది

"యేమో మరి, మెలకువొచ్చేసింది" అంటూ వెళ్ళిపోయింది కళ్యాణి.

అటు వైపు తిరగేస్తున్న పద్మనాభం దుమ్ములా లోపలికి ప్రవేశించిన కళ్యాణిని చూచి ఆశ్చర్యపోయాడు "ఏమమ్మా ఇంత పెందరాళే లేచావు? పెళ్ళైతే ఎలాగూ సాగదు ఇప్పుడైనా సుఖపడకపోతే ఎలాగ? నీ కేం పనుంది గనుక అప్పుడే లేవటానికి?" అనడిగాడు

వచ్చు ప్రశ్న, ప్రతిపాట్నా అదే మాట నేను ఎనిమిది గంటల కాని లేవటానికి ఎప్పుడైనా రాసి వుందేమిటి?" అని లోలోన చిరాకుపడింది

నోటు తీసిచ్చి "ఇక నాకు పనుంది సెలవివ్వండి." అని మృదువుగా అంటూ లేచాడు. రసీదు యివ్వబోతుంటే మందహాసం చేస్తూ వెళ్ళిపోయాడు, అందుకోకుండానే. అతడితల్లికి నమస్కరించి రసీదు బిల్లమీదుంచి వెళ్ళిపోయారు సురియా, రజియా.

"అతడు ఎంత సౌమ్యుడు కళ్యాణీ, ఎంత ఉదారత! ఎంత గంభీరత!" అంది పద్మ దారిలో.

కళ్యాణి తలవంచుకు నడుస్తూ ముసిముసి నవ్వులు నవ్వి వూరుకుంది.

"అబ్బో. అప్పుడే సిగ్గు వచ్చేసిందేమిటి!" హేళనచేసింది పద్మ.

"ఎక్కడా వెకిలిపోకడలేదు ఎంత పెద్దమనిషితరహాగా ప్రవర్తించాడు!" అంది పద్మ తిరిగి.

ఆదివారం ఉదయం కళ్యాణి గదిలో కూర్చుని మాట్లాడుకుంటున్నారు కళ్యాణీ పద్మా.

"నిన్ను చాలా అభినందిస్తున్నాను కళ్యాణీ. నీవు రాబోతున్నభర్త నిజంగా శ్రీకృష్ణభగవాను డంతటి సౌందర్యవంతుడూ, గంభీరుడూను." అంది పద్మ.

"సంతోషించాం కాని చిన్న సవరణ. తెలివైన ఆడపిల్లైనా సరే శ్రీరామచంద్రునితో వనవాసమే కోరుకుంటుంది కాని పదహారువేల ఎనమండ్రుగురు సవతులమధ్య శ్రీకృష్ణుడితో భోగాలు మాత్రం కోరుకోదోయ్." అని చకచకా నవ్వింది కళ్యాణి.

పద్మకూడా నవ్వు వచ్చింది "నిజంగా మనం గొప్పసాహసమే చేశాం కళ్యాణీ, కాలేజీలో పాస్ట్రెస్సుల అనుభవం ఇప్పుడు బాగా వుపయోగపడింది ప్రతివిద్యా జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు వుపయోగపడి తీర్తుంది."

"చాలా కృతజ్ఞురాల్ని పద్మా. నీ సహాయమే లేకుంటే అపోహాలతో అనుమానాలతో అసంతృప్తితో కాలం గడిపి వుండేదాన్ని."

"సరేకాని మంచి ఇంగ్లీషు పిక్చర్ వుంది వెళ్దామేమిటి? శాంసన్ అండ్ డెలైలా."

"ఓ తప్పకుండా."

ఇద్దరూ తయారై వెళ్ళబోతూంటే కమల చూసి "ఎక్కడికి?" అంది.

"సినిమాకమ్మా."

ఉగ్రురాలైపోయింది కమల. "చాల్లే, ఇంక నాల్గురోజుల్లో పెళ్ళి. బంధువులంతా దిగుతున్నారు. నువ్వింకా సినిమాలూ షికార్లూ అని యిలాగే విచ్చలవిడిగా తిరుగుతూంటే చూసినవాళ్ళు హర్షించాలా?"

"ఇందులో తప్పేముంది? అయినా బంధువులొస్తే నేనేంచెయ్యాలి? మర్యాదలు చెయ్యటానికి మీరున్నారుగా?"

అతడి ముఖం చూచిన కళ్యాణికూడా కొంచెం కలవరపడింది

"నాకే జ్యోతిష్కుడిపైనా యింత వరకూ సదభిప్రాయంలేదు. మీరైనా ఆ అభిప్రాయం కలిగిస్తారని నా ఆశ," అంది

చేతిలో రేఖలు పరీక్షిస్తున్న అతడు తలెత్తాడు. "సరిగ్గా ఏడవరోజున మీ కళ్యాణం అవుతుంది. ఆ తర్వాత ఈ అందరి సమక్షంలోనే స్వయంగా మీ చేతే నాపైగల అభిప్రాయం చెప్పిస్తాను"

సందేహంగా చూసింది కళ్యాణి "ఈ మాత్రం ఎవరినైనా అడిగి తెల్సుకొనికూడా చెప్పొచ్చు. జ్యోతిష్యపు ముసుగు అక్కర్లేదు"

అది ఆమె మాటలను లెక్కచెయ్యనట్లు చెప్పుకుపోతున్నాడు. "మీపై లక్ష్మీవాణీల కటాక్షం చాలా గొప్పది. మీ కాబోయే భర్త గుణవంతుడు, విద్యావంతుడు, రూపవంతుడు. త్వరలో మీరతనితో విదేశయానం కూడ చేసేట్లు రేఖలు చెప్తున్నాయి" చెప్పటం ముగించి 'ఏమంటారు?' అన్నట్లు సగర్వంగా చూచాడతడు

అతడి కొంటెచూపులకు కోపం వచ్చేసిన కళ్యాణి, "అరచేతిలో వైకుంఠం చూపడం జ్యోతిష్కులకు క్రొత్త కాదు," అంది చేతిని వెనక్కి తీసుకుంటూ

అతడికీ కోపంవచ్చింది "శాస్త్రాన్ని హేళన చెయ్యడం ఈ రోజులలో ఫాషనైంది," అంటూనే లేచి చకచకా వెళ్ళిపోయాడు. ఎందరు ఆపబోయినా ఆగలేదు. కళ్యాణిని అందరూ తలో మాటా అన్నారు

"డబ్బుకోసమే బయల్దేరినవాడైతే అలా డబ్బు తీసుకోకుండా వెళ్ళిపోతాడా? తొందరపడ్డావమ్మా" అన్న తండ్రిమాటలు విని 'నిజమేనేమో?' అనిపించి ... విచారించింది కళ్యాణి. అంతే, మరు క్షణమే మర్చిపోయి సరదాల సంబరంలో మునిగిపోయింది

కళ్యాణి ప్రసాదుల కళ్యాణం అతి వైభవంగా జరిగింది. అందంలో, విద్యలో అన్నిటా సరైన ఈ జంటకు సాటి ఉండరు. ఉండబోరు. అని అందరూ ప్రశంసించారు

అన్ని పెళ్ళితంతులూ ముగిశాయి. కళ్యాణిని భర్తతో సాగనంపవలసిన రోజు సమీపిస్తోంది. ఆ రోజు ఆదివారం. కళ్యాణం అంతా తీరిగ్గా హాల్లో కూర్చుని సరదాగోష్ఠిలో ఉన్నారు. కళ్యాణి, ప్రసాద్, పద్మశ్రీ, శ్రీహరి, మురళి మొదలైన విద్యార్థిదశలోని ముచ్చట్లు చెప్పుకుంటున్నారు. తల్లిదండ్రి మౌనంగా ఆనందంగా తిలకిస్తున్నారు

పెద్దకోడలు నవ్వు కలుగజేసుకొంది "అయితే కళ్యాణి పెళ్ళికొడుకును చూడకుండా పెళ్ళిచేసుకోనన్నావు ఏం? నిన్నటివరకూ మోసం చేస్తున్నారని పడిపోవాలని నీ కోరిక నెరవేరి

